Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | మంగళవారం జూన్ 3 2025 | సంపుటి:2 | సంచి 246 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-



## తెలంగాణ పునర్నిర్మాణం

# ప్రభుత్వ ఎజెండా



- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణవీణ,హైదరాబాద్,

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

-మిగతా 2 లో









## అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాలో రేవంత్ అగ్రగామి

- మహిళలకు 21 వేలకోట్ల వడ్డీలేని రుణాలు ఎక్కడ ఇచ్చారు
- రుజువు చేస్తే..ఎమ్మెల్యే పదవికి రాజీనమా చేస్తా
- ఒంటరిగానే బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది
- తెలంగాణ భవన్ అవతారణోత్సవాల్లో హరీష్ రావు సవాల్

తెలంగాణవీణ, హైదరాబాద్

అభివృద్ధిలో కేసీఆర్.. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అగ్రగామి అని మాజీ మంత్రి, భారాసఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. మహిళలకు రూ.21కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు- సీఎం చెప్పారని.. దాన్ని నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాలు విసిరారు. రూ.21

-మిగతా 2 లో




## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

### హరీష్ రావుకు పీసీసీ చీఫ్ సవాల్

తెలంగాణవీణ,హైదరాబాద్,

బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో

-మిగతా 2 లో

## మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

- బీహార్ అసెంబ్లీ పదవికాలం నవంబర్ 22తో ముగింపు
- త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం




తెలంగాణవీణ, న్యూఢిల్లీ

ఈ ఏడాది(2025) బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. రెండు లేదా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు తెలిసింది. దీపావళి (అక్టోబర్ 20), ఛత్ పూజ (అక్టోబర్ 28)

-మిగతా 2 లో

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ

తెలంగాణవీణన్యూఢిల్లీ



అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు- అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు

-మిగతా 2 లో

### నాలుగు కోట్ల మంది ఆకాంక్షను

# కేసీఆర్ నెరవేర్చారు

### ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించాం



- దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది
- మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారు
- తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం:
- అమెరికాలోని డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణవీణ,డాలస్

నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను

-మిగతా 2 లో



## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

- 11న వస్తానని సమాచారమిచ్చిన కేసీఆర్

హైదరాబాద్

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం

-మిగతా 2 లో

## నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

- త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి




తెలంగాణవీణ,న్యూఢిల్లీ,

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని,

-మిగతా 2 లో

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజి తరువాయి)

కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమిషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది. ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు– సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు– తెలుస్తోంది. హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

(మొదటి పేజి తరువాయి)

అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు– చేయడానికి కఇఊః÷ూకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు– తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు– చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ– ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ– ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఊః÷ూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

## నాలుగు కోట్ల మంది ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చారు

(మొదటి పేజి తరువాయి)

ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. ‘ మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది. పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు. బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు. దశాబ్ద కాలంగా ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇప్పుడూ అలాగే కనబడుతున్నది. నిన్నటి వరకు తెలుగు వారికి రెండు రాష్ట్రాలే ఉన్నాయి అనుకున్నా.. కానీ నాకు నిన్ననే అర్థం అయింది మనకి రెండు కాదు మూడు రాష్ట్రాలు ఉన్నాయని.. అది టెక్సాస్‌లో ఉందని. అమెరికాలో ఉన్నట్లు ఎంతమాత్రం అనిపించడం లేదు. 2015లో పెట్టుబడుల కోసం అమెరికాలో తిరుగుతూ డాలస్‌కు వచ్చాం. పదేండ్ల తర్వాత ఇక్కడకు వచ్చి చూస్తే కేసీఆర్ దూతలుగా ఎన్నో చేసి చూపించారు. జీవితంలో ఎన్నో కలలు కంటారు. కొందరు వాటిని సాకారం చేసుకుంటారు. 2001లో నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా కేసీఆర్ తెలంగాణ కలగన్నారు. ఒకే ఒక్కడిగా బయల్దేరారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండన్నారు. శూన్యం నుంచి బయల్దేరి అందరినీ ఏకం చేసి తెలంగాణను సాధించారు. విదేశీ గడ్డపైనా జై తెలంగాణ అని నినదించారు. ఎన్నో అవమానాలను అధిగమించి తెంగాణను సాధించారు. మేం బాధ్యతగా భావించడంతోనే అనితర సాధ్యమైన విజయాలు చేకూరాయి. స్వరాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలుపుకోవడంలో ఏ అవకాశాన్ని వదులుకోలేదు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం. మళ్లీ మూడేండ్లలో తిరిగి బిడ్డ తెలంగాణ తల్లి వద్దకు చేరుతుంది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశాం.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ– అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె–టైర్లు వేస్తూ – ‘నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరపున పోటీ– చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ పునర్నిర్మాణం ప్రభుత్వ ఎజెండా

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్– 2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా.. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు– చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు– మహిళా శక్తి క్యాంటీ–న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ– పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్సిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు– చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు– పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు– రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు–బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు–ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు– సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి– 2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు–బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు– చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు–న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ–లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ–ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్య్ర వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో కేసీఆర్.,అబద్దాలో రేవంత్ అగ్రగామి

(మొదటి పేజి తరువాయి)

వేల కోట్ల వడ్డీలేని రుణాలను మహిళలకు ఇచ్చినట్లు ఆధారం చూపిస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఛాలెంజ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోదని.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీచేస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వంద సీట్లతో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు మధుసూదన చారి, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాతో పాటు– బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అమరవీరులకు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి గారికి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్ట్ ను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తే రెడ్ బుక్‌లో పేర్లు రాసుకుంటామని హరీశ్‌రావు తెలిపారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని.. జాగ్రత్తగా ఉండాలని పోలీసులు, ఇతర ఉన్నతాధికారులను హెచ్చరించారు. రాష్ట్రంలో 12 వేల కోట్ల ప్రాజెక్టులను కేవలం నలుగురు బడా కాంట్రాక్టర్లకే కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండే ఒక ఎంపీ, ఒక కార్పొరేషన్ చైర్మన్ మిస్ వరల్డ్ ఇంగ్లండ్ కంటెస్టెంట్ మిల్లీ మ్యాగీతో అసభ్యకరంగా ప్రవర్తించారనే వార్తలు వస్తున్నాయని తెలిపారు. దీనిపై వెంటనే సీసీ టీవీ ఫుటేజీ రిలీజ్ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్షలు నిర్వహిస్తున్నావా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఒక్క ప్రాజెక్టు కట్టారా? ఒక్క చెరువు తవ్వారా అని ప్రశ్నించారు. రైతుబంధు, రైతుబీమా ఎగ్గొట్టారు.. రుణమాఫీ కొంతే చేశారని విమర్శించారు.

## మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

(మొదటి పేజి తరువాయి)

ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలను షెడ్యూల్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా నివేదించింది. కాగా, బీహార్ అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 22తో ముగియనుంది. అంతకంటే ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈనెలలోనే బీహార్‌ను సందర్శించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. 2020 బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. అక్టోబర్ 28, నవంబర్ 3, నవంబర్ 7 తేదీల్లో ఓటింగ్ జరిగింది. నవంబర్ 10న ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ నేతృత్వంలోని కూటమి భారీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

(మొదటి పేజి తరువాయి)

అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు–కున్నట్లు– తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు–బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయి విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811


# పాకిస్థాన్‌లో ఆలయ భూమి కబ్జా..
# సింధ్ ప్రావిన్సులో హిందువుల ఆందోళన

**తెలంగాణవీణ, కరాచీ**
పాకిస్థాన్ లోని సింద్ ప్రావిన్సులో హిందువులు ఆదివారం ఆందోళన నిర్వహించారు. ఆ ప్రావిన్సులోని హైదరాబాద్ సిటీలో ఉన్న చరిత్రాత్మక ఆలయానికి చెందిన ఆరు ఎకరాల భూమిని కబ్జా చేసిన నేపథ్యంలో నిరసన చేపట్టారు. ముసా ఖతియాన్ జిల్లాలో ఉన్న టాండో జామ్ పట్టణంలో ఈ ఆందోళన జరిగింది. కరాచీకి 180 కిలోమీటర్ల దూరంలో ఆ ప్రాంతం ఉన్నది. ముసా ఖతియాన్‌లో ఉన్న శివాలయాన్ని ఆక్రమించి, అక్కడ అక్రమ కట్టడాన్ని నిర్మిస్తున్నట్లు హిందూ సంఘం నేత సీతల్ మేఘ్వార్ ఆరోపించారు. నిరసన ప్రదర్శలో మహిళలు, చిన్నారులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ దళిత్ ఇతెహద్ సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు ఆందోళన నిర్వహించారు. హిందువుల సంక్షేమం, హక్కుల కోసం ఆ సంస్థ పోరాడుతోంది. ఆలయం పవిత్రమైందని, కానీ ఆలయం చుట్టు బిల్డర్లు నిర్మాణం సాగిస్తున్నారని, శ్మశానవాటిక వద్ద కూడా నిర్మాణం జరుగుతున్నట్లు హిందూ నేత రామ్ సుందర్ తెలిపారు. నిర్మాణాలు



చేపడుతున్న సింధ్‌లోని శక్తివంతమైన ఖాష్‌ఖేలీ వర్గానికి చెందిన బిల్డర్లపై చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. టాండో జామ్ ప్రెస్ క్లబ్ వద్ద నిరసన ర్యాలీని విరమించారు. శివాలయానికి వెళ్లే మార్గాన్ని కూడా బిల్డర్లు బ్లాక్ చేసినట్లు హిందువులు ఆరోపించారు. పోలీసులకు, జిల్లా యాజమాన్యానికి లిఖిత పూర్వక లేఖలు రాసినా ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. భూకబ్జాదారుల రాజకీయ ప్రభావం వల్ల పోలీసులు ఆక్రమణలను అడ్డుకోవడం లేదన్నారు. ఒకవేళ ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే హైదరాబాద్ సిటీలో నిరసన చేపడుతామని ఓ హిందువు తెలిపారు.

# విమానాశ్రయంలో అరుదైన పాములు సీజ్..
## థాయ్ నుంచి సరీసృపాలు స్మగ్లింగ్



**తెలంగాణవీణ, ముంబై**
సరీసృపాల జాతికి చెందిన అరుదైన పాములను() ముంబై ఛత్రపతి శివాజీ మహారాజ్ విమానాశ్రయంలో పట్టుకున్నారు. థాయిలాండ్ నుంచి వస్తున్న ప్రయాణికుడి నుంచి వాటిని సీజ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే ఇలాంటి సర్పాలను భువనేశ్వర్ ఎయిర్‌పోర్టులోనూ సీజ్ చేశారు. కస్టమ్స్ శాఖ అధికారులు తన ఎక్స్ పోస్టులో ఆ సర్పాలకు చెందిన ఫోటోలను రిలీజ్ చేశారు. బ్యాంకాక్ నుంచి మే 31వ తేదీన వచ్చిన ప్రయాణికుడి నుంచి సరీసృపాలను సీజ్ చేశారు. అతని బ్యాగులో ఆ అరుదైన జాతికి చెందిన పాములను గుర్తించినట్లు చెప్పారు.థాయిలాండ్ నుంచి వస్తున్న ప్రయాణికుల్లో .. వారం రోజుల్లోనే ఇద్దరు వ్యక్తుల నుంచి అరుదైన పాములను స్వాధీనం చేసుకున్నారు. ఆగ్నేయాసియా, భారత విమానాశ్రయాల మధ్య స్మగ్లింగ్ నెట్వర్క్ ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ముంబై కస్టమ్స్ అధికారులు ఆపరేషన్ చేపట్టారు. దాని ద్వారానే అరుదైన జాతులకు చెందిన ప్రాణులను పట్టుకున్నారు. వీటిల్లో స్పైడర్ టెయిల్ హార్న్ వైపర్స్, ఏసియన్ లీఫ్ టర్టల్స్, పిట్ వైపర్స్ ఉన్నాయి.

# భారత్‌లో కార్ల తయారీకి టెస్లా ఆసక్తిగా లేదు
## - కేంద్ర మంత్రి కుమారస్వామి



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ:**
టెస్లా కంపెనీ భారత్‌లో తన కార్లను ఉత్పత్తి చేయడానికి ఆసక్తిగా లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. కానీ ఆ కంపెనీ ఇండియాలో షోరూమ్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ ఉత్పత్తులపై టారిఫ్‌లు పెంచిన విషయం తెలిసిందే. ఒకవేళ టెస్లా కంపెనీ ఇండియాలో ఉత్పత్తి ప్రారంభిస్తే అప్పుడు తమ వ్యాపారానికి సమస్య ఏర్పడుతుందని ట్రంప్ అన్నారు. అయితే భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు మార్గదర్శకాలను నిర్దేశిస్తూ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ టెస్లా కంపెనీ ఇండియాలో షోరూమ్‌లు స్టార్ట్ చేసేందుకు ఎక్కువ ఆసక్తిగా ఉన్నట్లు చెప్పారు. తయారీ కోసం ఆ కంపెనీ ఆసక్తిగా లేదన్నారు.ఇప్పటి వరకు టెస్లా కంపెనీ ఉత్పత్తిపై శ్రద్ధ చూపట్ట లేదని, స్టేక్ హోల్డర్ల సమావేశంలో ఇప్పటి వరకు టెస్లా ప్రతినిధి ఒక్కసారి మాత్రమే పాల్గొన్నాడని మంత్రి వెల్లడించారు. రెండవ, మూడవ రౌండ్ చర్చల్లో ఆ కంపెనీ ప్రతినిధి పాల్గొనలేదని తెలిపారు. టెస్లా సీఈవో బిలియనీర్ ఎలన్ మస్క్ ఇటీవల భారత పర్యటనను రద్దు చేసుకున్నారు. పని భారం వల్ల ఆయన ఏప్రిల్ ట్రిప్‌ను రద్దు చేసుకున్నారు.

# మిలిటరీ క్యాంప్‌పై విరిగిపడ్డ కొండచరియలు..
## ముగ్గురు భద్రతా సిబ్బంది మృతి



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ:**
ఈశాన్య రాష్ట్రం సిక్కిం లో ఘోర ప్రమాదం సంభవించింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలకు ఉత్తర సిక్కింలోని ఛతేన్ అనే ప్రదేశంలో మిలిటరీ క్యాంప్‌పై కొండచరిలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో కనీసం ముగ్గురు భద్రతా సిబ్బంది మరణించగా.. మరో ఆరుగురు గల్లంతయ్యారు.రక్షణ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో భారీ వర్షం కారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ముగ్గరు ప్రాణాలు కోల్పోగా.. ఆరుగురి ఆచూకీ గల్లంతైంది. మరో నలుగురు ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలి నుంచి ముగ్గురి మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఆచూకీ గల్లంతైన వారికోసం సహాయక బృందాలు నిర్విరామంగా శ్రమిస్తున్నాయని రక్షణశాఖ అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల్లో వర్షం బీభత్సం సృష్టిస్తోంది. సిక్కిం, అస్సాం, మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాల్యాండ్, మేఘాలయలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నారు. కొన్ని చోట్ల వరదలు పోటెత్తుతున్నాయి. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో కనీసం 34 మంది మరణించారు. మరోవైపు ఈశాన్య రాష్ట్రాల్లో నేడు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

# ఇండిగో విమానాన్ని ఢీకొట్టిన పక్షి..
## ఎమర్జెన్సీ ల్యాండింగ్



**తెలంగాణవీణ, రాంచీ:**
ఇండిగో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానంలో ఉన్న 175 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం బీహార్ రాజధాని పాట్నా నుంచి జార?ండ్ రాజధాని రాంచీకి ఇండిగో విమానం బయలుదేరింది. అయితే రాంచీ సమీపంలో గాలిలో ఎగురుతున్న ఇండిగో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. సుమారు 3,000 నుంచి 4,000 అడుగుల ఎత్తులో విమానం ఉన్నప్పుడు ఈ సంఘటన జరిగింది.కాగా, పక్షి ఢీకొట్టిన ఇండిగో విమానాన్ని రాంచీలోని బిర్సా ముండా విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేసినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారి తెలిపారు. ఆ విమానంలోని 175 మంది ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు చెప్పారు. పక్షి ఢీనడం వల్ల విమానానికి జరిగిన డ్యామేజ్‌ను ఇంజినీర్లు అంచనా వేస్తున్నారని అన్నారు. మరోవైపు ఆదివారం ఢిల్లీ చేరుకున్న ఇండిగో విమానం తీవ్ర వాతావరణం కారణంగా అల్లకల్లోలానికి గురైంది. దీంతో కొంతసేపు గాలిలో చక్కర్లు కొట్టింది. ఆ తర్వాత సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది.

# మెరికా దిగుమతులపై రాయితీలను తొలగించనున్న భారత్.. ఎందుకంటే..!

**తెలంగాణవీణ, న్యూఢిల్లీ:**
అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు ఇస్తున్న రాయితీలను క్రమంగా తొలగించాలని భారత్ భావిస్తున్నది. అంతేగాక అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయ్యే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికాకు చెందిన వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా నోటీసులు ఇప్పించినా.. అమెరికా స్పందించకపోవడంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. అయితే ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. భారత్ నిర్ణయం బహుపాక్షిక వాణిజ్య నియమాలకు




అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది. ఈ విషయంపై భారత్‌తో ఎలాంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను దామాషా ప్రకారం తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమినియంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు.. ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దాంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుపడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది.


GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

## సంపాదకీయం

# విద్యారంగ పటిష్టత.. నీటిమీద రాతలు !

ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వ విద్యారంగం పటిష్టత పేరుతో ఏళ్లుగా కబుర్లు చెప్పి కాలయాపన చేస్తున్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చాల్సిందే. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. స్కూళ్లకు సరైన వసతులు ఉండవు. టీచర్ల సంగతి సరేసరి. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. ఏటా కనిపిస్తున్న దృశ్యాలే ఇవి. ఇకపోతే జూన్ మాసం వచ్చిందంటే తల్లిదండ్రులు గుండోల్లో దడ పట్టుకుంటుంది. పిల్లకు స్కూళ్లు తెరిచేనాటికి ఫీజులు, పుస్తకాలు, షూస్ ఇలా రకరకాల ఖర్చులు తడిసిమోపెడు అవుతుంటాయి. ప్రభుత్వ స్కూళ్లలో భరోసా లేకపోవడంతో చాలామంది తల్లిదండ్రులు అప్పుల చేసి పిల్లలను ప్రైవేట్ స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. అందుకే ఏటా పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలను కట్టగట్టి పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో వారం రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాయని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లుమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.50వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. హైదరాబాద్ లాంటి నగరంలో పిల్లవాడికి కనీసం 2 నుంచి 3 లక్షల వరకు ఖర్చు అవుతోంది. యూనిఫామ్, పుస్తకాలు, తదితరాలు మళ్లీ అదనమని గుర్తించాలి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్య,వైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు స్జబెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోదామని గత ప్రభుత్వం ప్రయత్నించి విఫలమయ్యింది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా అన్న చర్చ సాగింది. అదీలేదు...ఇదీ లేదన్నట్లుగా రెంటికి చెడ్డ రేవడిలా విద్యారంగం తయారయ్యింది. ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై నియంత్రణ లేకుండా పోయింది. ప్రభుత్వ స్కూళ్లు బలపడితే ప్రైవేట్ దోపిడీ తగ్గుతుందన్న కనీస జ్ఞానం లేకుండా పాలకులు ఉన్నారు. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? అన్న వారు ఏ పనీ చేయకుండానే పోయారు. నిజానికి ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను, తయారు చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడతాయని అందరి అభిప్రాయం. నిపుణులు మాతృభాషా బోధనే మేలంటున్నారు. ఇంగ్లీష్ నేర్పడం వేరు. బోధన వేరని అభిప్రాయంగా ఉంది. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. భాషా శాస్త్రవేత్తలు, సంఘాలు, రాజకీయ పార్టీలతో సంప్రదించాలి, చర్చించాలి. అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాష లోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాష లోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. మన దేశంలో అన్ని రాష్ట్రాలు వారి భాషా మాధ్యమంలో విద్యను కొనసాగిస్తు న్నాయి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంగ్లీషు నేర్చు కోవడంలో తప్పులేదు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్,హిందీభాషలు నేర్పితే సరిపోతుంది. తెలుగే అర్థం కాక వారి తెగల భాషలో వాలంటీర్లు అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమం లో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

**-ఐ అండ్ పిఆర్ లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..**

**-కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్**




**తెలంగాణవీణ, కరీంనగర్,**

కరీంనగర్ ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన

**-రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**తెలంగాణవీణ, మానకొండూరు,**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం,డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళు లర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఓదెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం



వెల్దండ మండల కార్యాలయం

**తెలంగాణవీణ, వెల్దండ,)**

వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెండావిష్కరణలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి , సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్, పర్వత్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, ఎర్ర శీను సిమ్ముల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, తక్కెళ్ళపల్లి శేఖర్, ముదిగొండ రమేష్, కడారి శీను, ఎండి రషీద్ గుద్దటి కిష్టాల్ మట్ట భరత్ మట్ట మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో కార్తీక్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి కిరణ్ కుమార్, ఆర్ ఐ శంకర్ కార్యాలయ సిబ్బంది మరియు వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెల్దండ పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్న పోలీస్ సిబ్బంది. మరియు పోలీస్ స్టేషన్లో పతావిష్కరణ చేసిన ఎస్ఐ జక్కిఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# పేరుకేనా 100 రోజుల ప్రణాళిక...

# ప్రజా సమస్యలు పట్టవా సారు






**-కలెక్టరేట్ కార్యాలయం ఉన్న మున్సిపాలిటీలో ఈ దుస్థితి ఉంటే మారుమూల మున్సిపాలిటీల పరిస్థితి ఏమిటో ?**

**-సమావేశాలు, అవగాహన ర్యాలీలతోనే సరి**

**-శామీర్‌పేటలో ఏరులై పారుతున్న మురుగునీరు**

**-మాజీ ప్రజాప్రతినిధులు వినతిదారులు**



**తెలంగాణ వీణ,మేడ్చల్ జిల్లా :**
పేరుకే100ల ప్రణాళికా ? సమావేశాలు, అవగాహన ర్యాలీలతోనే సరిపెడతారా ? ప్రజా సమస్యలను పట్టించుకునేది ఉందా ? ఇలా ఎన్నో ప్రశ్నలు ప్రజలు ముంగిట్లో కదలాడుతున్నాయి. మే 29 నుంచి 100 ప్రణాళిక పేరుతో సమావేశాలు, అవగాహన ర్యాలీలతో ఉరుకులు పరుగుతు పెడుతున్న అధికారులు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం దయ్యమై పట్టి పీడిస్తున్న పట్టించుకున్న పాపాన పోవడం లేదని అధికారులు పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారంపై అధికారులు స్పందించడం లేదంటు ప్రజాప్రతినిధులు, నాటి పాలకునే నేటి ఫిర్యాదు దారులుగా మారుతున్నారు. ఇది ఎక్కడో కాదు మేడ్చల్ కలెక్టరేట్ కూతివేటు దూరంలోనే తూంకుంట మున్సిపల్ పరిధిలో ఈ దుస్థితి. గుంతలు పడిన రోడ్లు, రోడ్లపైనే ఎరులైన పారుతున్న మురుగునీరు, రోడ్లపక్కనే ఎక్కడ చూసిన చెత్తా చెదారం ఇలా చెప్పుకుంటు పోతే అడుగడుగున అంతులేని సమస్యలు. గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పుడే బాగుండేదని మున్సిపల్‌లో విలీనం తర్వాత శామీర్‌పేట, బొమ్మరాశిపేట, బాబాగూడ గ్రామాల పరిస్థితి అద్వానంగా తయారయ్యింది. ప్రజా సమస్యల గుర్తింపు, సమస్యల పరిష్కార చర్యలపై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి 100ల కార్యక్రమం ప్రవేశపెట్టిన అది కేవలం కాగితాలకే పరిమితం అవుతుంది. ఇప్పటికే మున్సిపల్ అధికారులు చల్లగా ఏసీగదుల్లో సమావేశంలు పెట్టి చేతులు దులుపుకున్నారు. ఆదిలోనే ఇలా ఉంటి 100 రోజుల ప్రణాళిక పరిస్థితి ఏవిధంగా ఉంటుందో నని ప్రజలు ముక్కున వేలువేసుకుంటున్నారు.

**మాజీ ప్రజాప్రతినిధులు ఫిర్యాదు దారులు :**
తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేట గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. ఎక్కడ పడితే అక్కడే చెత్తా చెదారం, రోడ్లపైనే ఎరులైపారుతున్న మురుగునీరు, ఇంటింటికి నల్లానీళ్లు సరైన మోతాదులో రాని పరిస్థితి ఇలా అడుగడుగున సమస్యలే స్వాగతం పలుకుతున్నాయి. ప్రజలు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించని అధికారుల పనితీరుతో మాజీ సర్పంచ్ బత్తులు కిశోర్‌యాదవ్ గ్రామస్తులతో కలిసి సమస్యలను పరిష్కరించండి సారు అంటు వినతి పత్రాన్ని అందజేశారు. ముదిరాజ్ కాలనీ నుంచి సుభాష్‌చంద్రబోస్ విగ్రహ్ వరకు గత రెండు మూడు రోజుల నుంచి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

## ఏడు గుళ్ళు కమ్యూనిటీ హాల్ లో ఫ్రీ హెల్త్ క్యాంప్.. విశేష స్పందన..



**తెలంగాణ వీణ/తార్నాక:**
మాణికేశ్వరి నగర్ ఏడు గుళ్ళు కమ్యూనిటీ హాల్ లో ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ కు ముఖ్యఅతిది గా కంటస్టెడ్ ఎమ్మెల్యే ఆదమ్ సంతోష్ కుమార్ హాజరై క్యాంపును ప్రారంభించారు. హెల్త్ క్యాంప్ చెన్నై నర్సింగ్ సౌజన్యంతో ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. Dr. ప్రసన్న లక్ష్మి.(డీ ఎన్ బీ, ఈ ఎన్ టి) dr. పల్లవి(ఎంబిబిఎస్) డాక్టర్లు బస్తీ వాసులను వివిధ రకాల జబ్బులు ఉన్నవారికి చికిత్స చేశారు.భారీ సంఖ్యలో వైద్య శిబిరానికి మణికేశ్వరి నగర్ వారు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్.కె.నరసే మ్.లెంగయ్య.బి.నర్సింహ. .అశోక్. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యములో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.



**తెలంగాణ వీణ/ఓయూ:**
ఏ బీ వీ పీ ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యములో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్ గారు హాజరై జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నీళ్ళు, నిధులు,నియామకాలు అనే మూడు నినాదాలతో 1969 లో మొదలై 2014 వరకు దశాబ్దాల పోరాటం తరువాత ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా అవతరించింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఏ బీ వీ పీ కీలక పాత్ర పోషించిందని నా రక్తం - నా తెలంగాణ ,సమర బేరి,విద్యార్థి రణబేరి , ఇలా అనేక ఉద్యమాలు చేసి అనేక మంది కార్యకర్తలు కేసులకు ,జైళ్లకు సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో పాల్గొన్నారని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ అవతరణలో ఉస్మానియా యూనివర్సిటీ పాత్ర అతి కీలకమైంది అని అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించిన గడ్డ ఉస్మానియా అని పేర్కొన్నారు. విద్యార్థులమైన మనం అందరం స్వరాష్ట్ర ఆకాంక్షలకు అనుగుణంగా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండి స్వరాష్ట్ర అభ్యున్నతికి పాటుపడాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ బీ వీ పీ స్టేట్ జాయింట్ సెక్రటరీ అలివేలి రాజు, సిటీ శోధ్ కన్వీనర్ సంగదీప్, స్టేట్ ఎక్స్యూటివ్ మెంబర్ కల్యాణ్,సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలు,యూనివర్సిటీ నాయకులు కోటి, ఈక్షిత్,మనీష్, శివ,రేవంత్, సాయి, సర్దార్ , వినీత్,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## సుక్క గణేష్ కుటుంభాన్ని పరామర్శించిన కేంద్ర మంత్రి






**తెలంగాణ వీణ/తార్నాక:**
బిజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుక్క గణేష్ ముదిరాజ్ గత కొంత కాలం క్రితం సతీ వియోగం పొందారు. సుక్క అర్చన అనారోగ్యంతో గత 8 నెలల క్రితం మృతి చెందింది. ఈ నేపద్యంలో సోమవారం సికింద్రాబాద్లోని బస్తీ పర్యటనలో భాగంగా లాలాపేటకు వచ్చి కేంద్ర మంత్రి కిషన్రెడ్డి ఆ విషయం తెలుసుకుని గణేష్ ముదిరాజ్ నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. గణేష్ ముదిరాజ్ భార్య అర్చన చిత్రపటం వద్ద మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ ముదిరాజ్, రోహిత్, అజయ్, రేణుక, విజయలక్ష్మి, స్తానిక బిజేపి నాయకులు ఉన్నారు.

## ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా :**
ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు శామీర్‌పేట ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ లలిత, మేడ్చల్ ఐటీఐ ప్రన్సిపల్ హనుమానాయక్‌లు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ 2025-2026,27 విద్యా సంవత్సరానికి శామీర్‌పేటలో ఎలక్ట్రిషన్ ఫిట్టర్,( కోపా) కంప్యూటర్ ఆపరేటర్ ఆండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, మేడ్చల్‌లో కోపా, వెల్డర్ మెకానిక్ డిసిల్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నిషియన్, మానుఫాన్ రింగ్(ప్రోసెస్ కంట్రోల్ఆండ్ఆటోమేషన్ టెక్నిషియన్, ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రానిక్-మెకానిక్, ఫిట్టర్, టర్నర్, వర్చువల్ అనాలసిస్ ఆండ్ డిజైనర్-ఎఫ్ఈఎమ్, సీఎనేని మెకానిక్ టెక్నిషియన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్, డికింటల్స్ మానుఫ్యాక్చరింగ్ టెక్నిషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆ కోర్సులకు మొదటి విడద ప్రవేశాలకు దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ నెల 2 నుంచి 21వ తేది వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ స్కాన్ చేసి www.iti. telangana.gov.in వెబ్ సైట్లో ఆన్ లైన్ లో దరఖాస్తులను చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకునే ముందు దృవపత్రాల్లో పుట్టన తేది ఎస్ఎస్‌సీ మెమో ప్రకారం ఉందేలా చూసుకోవాలన్నారు. సీటు కేటాయించినట్లైతే దరఖాస్తులో అందించిన మొబైల్ నంబరును ITI కోర్సు పూర్తయ్యే వరకు మార్చకూడదని సూచించారు. మొబైల్ నంబరులో ఏదైనా మార్పు చేస్తే అట్టి అడ్మిషన్‌ను రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే

**రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన ఉత్సవాలలో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి**



**తెలంగాణ వీణ/ చేగుంట**
అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లే అని, చేగుంట మండల పరిధిలోని పెద్ద శివనూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టాపన ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి దయతో వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట పండి ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు అనంతరం మున్నూరు కాపు సంఘం,ఉత్సవ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంగం నాయకులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు




**తెలంగాణ వీణ /చేగుంట...**
మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట తహసీల్దార్ మాట్లాడుతూ సమస్థ మండల ప్రజలకు తెలియచేయునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు గౌరవ జిల్లాకలెక్టర్ ఆదేశాను సారం రేపటి నుండి అనగా ఈ నెల 3 వ తేదీ నుండి 20 తేదీ వరకు మండల పరిధిలో అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించడం జరిగింది. ఆయా గ్రామాలలో రెవెన్యూ సదస్సు నాడు భూమి కి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు, సంబంధిత పత్రాలతో రెవెన్యూ అధికారులకు నివేదించినట్లైతే, అట్టి అర్జిని పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారించుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలియ చేయనైనది. అలాగే గ్రామ స్థాయి అధికారులు, ఆయా గ్రామాలలో జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమంకు తప్పనిసరిగా హాజరు కావాలని కోరడమైనది.

## నేషనల్ లా యూనివర్సిటీ వీసీ(కొచ్చి) గా నియామకం అయినా

**సీనియర్ ప్రొఫెసర్ జీబీ రెడ్డి గారికి ఘన సన్మానం..**






**తెలంగాణ వీణ/ఓయూ:**
ఉస్మానియా యూనివర్సిటీ:ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ( లా) కళాశాల సీనియర్ ప్రొఫెసర్ జీ బీ రెడ్డి కేరళ రాష్టం, కొచ్చిలోని నేషనల్ లా యూనివర్సిటీ వీసీ గా నూతనంగా నియామకం అయినా సందర్భంగా నేడు లా కళాశాల లో జరిగిన సన్మాన కార్యక్రమంనికి, కళాశాల పూర్వ విద్యార్థి తెలంగాణ డాక్టరేట్ అసోసియేషన్ రాష్ట అధికార ప్రతినిధి ( టీ జీ డీ ఏ) డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ హాజరై ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు, విద్యార్థులు, మరియు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లాలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవాలు


కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ:ఎంఎల్ఏ మల్లారెడ్డి





**తెలంగాణ వీణ,మేడ్చల్ జిల్లా :**
కెసిఆర్ సారధ్యంలో జరిగిన మలిదశ ఉద్యమంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యపడిందని మాజి మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో, రాఘవేంద్ర నగర్ జయశంకర్ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం కెసిఆర్ తన ఉద్యమంతో ప్రజలను ఏకతాటిపై తీసుకొచ్చారన్నారు. కెసిఆర్ ఉద్యమం, అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏండ్ల నాటికల సాకారం అయిందన్నా రు. అదే విధంగా మేడ్చల్ జిల్లాలోని అలియాబాద్, మూడుచింతలపల్లి, తుంకుంట, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, ఎల్లంపేట్ మునిసిపల్ కార్యాలయాలు, కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ పథకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ లు పవన్ కూమర్, చంద్రశేఖర్, వెంకట గోపాల్, నాగిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్, దయానంద్, నిషిత, నర్సింగ్ గౌడ్ , నవీన్ రెడ్డి, రాజిరెడ్డి సందీప్ గౌడ్ , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# నేటి నుండి రెవెన్యూ సదస్సులు



**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 2 :**
రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహా రెడ్డి, శామీర్ పేట్ తహసీల్దార్ యాదగిరి రెడ్డి కోరారు. ఈ నెల 3వ తేది నుండి గ్రామ గ్రామాన భూ సమస్యల పరిష్కారం కోసం రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మూడుచింతలపల్లి - చిన్నపర్వతాపూర్ గ్రామ సదస్సు రైతు వేదికలో, నాగిశెట్టిపల్లి గ్రామానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహించనున్నట్లు తెలిపారు.శామీర్ పేట్ మండలంలో పోతాయిపల్లి వార్డు కార్యాలయం, యాడారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తమన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ...

-ఎమ్మెల్యే బీఎల్ఆర్,కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ, వీణ,ఉప్పల్....**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని పిస్తా హౌస్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ జెండాను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి పరిచారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 16 నెలల్లో ప్రజలు కాంగ్రెస్ పాలనతో ఎంతో విసిగిపోయారని, మళ్లీ కెసిఆర్ ఏ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీ. శే. అంపాల పద్మారెడ్డి సంస్మరణ కార్యక్రమం.





**తెలంగాణ వీణ/నాచారం:**
బిజెపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీ. శే. అంపాల పద్మారెడ్డి సంస్మరణ కార్యక్రమం నాచారం డివిజన్ పరిధిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్,జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లారెడ్డి,




మహిళా మోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు శిల్ప రెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్,మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, చంద్రమౌళి, రాజిరెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, గోపి, మరియు కాలనివాసులు, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పార్టీలకు అతీతంగా నాయకులు మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి సేవలను కొనియాడారు.

# అమరుల ఆశయాలను సాధిద్దాం

-తెలంగాణ రాష్ట్ర NSUI నాయకుడు గొల్ల జాన్.



**తెలంగాణ వీణ...**
ఆంధ్ర వలస పాలన ను వ్యతిరేకించి తొలి దశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసి అమరులైన అమరవీరులందరికి ఎన్.ఎస్.యూ.ఐ తరుపున ఉద్యమ జోహార్లు తెలియజేస్తామని అలాగే మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసపడుతున్న సమయంలో 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయి తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం అయినటువంటి ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. అమరుల త్యాగాల పై ఏర్పడ్డ తెలంగాణ 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో అన్యాయానికి గురి అయ్యిందని అన్నారు,సాధించుకున్న తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ది పొందిందని ఆరోపించారు, కాంగ్రెస్ పార్టీ ఈ ప్రజా ప్రభుత్వం లో అమరుల ఆశయాలను ఖచ్చితంగా నెరవేర్చి దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దే భాద్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్నారు అని అన్నారు. ఆకలితో అయినా చస్తాం గాని ఈ అవమానాలు, ఆధిపత్యాన్ని మేము భరించలేం అని సాధించుకున్న తెలంగాణ.. కానీ స్వరాష్ట్రం సాధించామనే సంతోషం కరువైంది గత పదేళ్ళు అదే నియంత రాచరిక పోకడలను భరించినం.అసలైన స్వేచ్ఛ తెలంగాణను సాధించుకున్నాం.దొరపాలన నుండి విముక్తి పొందినం..!!

# నిరుపేదలకు అండగా నిలుస్తున్న సానీక్ష ఫౌండేషన్




**తెలంగాణ వీణ /చేగుంట**
మెదక్ జిల్లా, శంకరంపేట్(రా) మండలం, హైదరాబాద్ కు చెందిన భార్గవ్ ఆర్యన్, లక్ష్మి మరియు అనూష వారి బృందం సహకారం తొ సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు కొండాపూర్ గ్రామం , చిన్న శంకరంపేట్ మండలం, మెదక్ జిల్లాకు చెందిన కొప్పుల సుజాత చిన్న వయసులో భర్తను కోల్పోయి 12 సంవత్సరాల లోపు వున్నా ఇద్దరు పిల్లలను అలానే కుటుంబానికి నడిపించడానికి ఇబ్బంది పడుతున్న విషయాన్నీ శ్రీనివాస్ ద్వారా తెల్సుకున్న సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ హైదరాబాద్ కు చెందిన భార్గవ్ ఆర్యన్ మిత్రుల సహకారంతో ఈ రోజు సుజాత ను కుట్టు మెషిన్ అందించడం జరిగింది. కుట్టు మెషిన్ అందించి తన కాళ్ళ మీద తను నిలబడేలా చేయడానికి ముందుకు వచ్చి కుట్టు మెషిన్ దానం చేసిన దాతలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు డా డి శివ. ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ, సెక్రటరీ భాను ఎంపీడీఓ ఆఫీస్ ఆపరేటర్ శ్రీనివాస్,కో ఆర్డినేటర్ నగేష్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమస్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విస్తృత పర్యటన.





**తెలంగాణ వీణ/తార్నాక:**
సికింద్రాబాద్ నియోజకవర్గంలోని పలు మున్సిపల్ డివిజన్లలో నెలకొన్న బస్తీ సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా పర్యటించారు. లాలాపేట ఇందిరానగర్ బి కాలనీలో అడ్డగుట్టలో జరిగిన బస్తీ కార్యక్రమాల్లో జిహెచ్ఎంసి అధికారులు, జలమండలి అధికారులు ,విద్యుత్ అధికారులు, పలు విభాగాల అధికారులు కేంద్ర మంత్రి వెంట ఉండి ప్రజల ద్వారా వస్తున్న సమస్యలను నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరంలో పౌర సేవలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు జిహెచ్ఎంసి అధికారులు సమస్యల పరిష్కారానికి దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, తార్నాక డివిజన్ అధ్యక్షులు ఉపేందర్ యాదవ్, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య, సీనియర్ నాయకులు సారంగపాణి, గణేష్ ముదిరాజ్ పోచయ్య, హరి, నాగేశ్వర్ రెడ్డి రాము వర్మ, బీజేపీ మహిళా శ్రేణులు శారదా మల్లేష్, జ్యోతి ,అనూష,తదితరులు ఉన్నారు.

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్




**తెలంగాణ వీణ,మహబూబాబాద్ జిల్లా**
మహబూబాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం,రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని అన్నారు.ప్రశాంత వాతావరణం,శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని,దానికనుగుణంగా అధికారులు,సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు,కీర్తి ప్రతిష్ట లు తీసుకురావాలని కోరారు.అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం పోలీస్ సిబ్బంది అధికారులకు ఎస్పీ గారు చేతుల మీదుగా పోలీస్ పతకాలు అందచేశారు.

## బిజినెస్

# మహిళలకు గుడ్‌న్యూస్.. బంగారం ధర మళ్లీ తగ్గింది..

### తులం రేటు ఎంతుందంటే?

తెలంగాణవీణ, బిజినెస్

బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం తులం బంగారం ధర లక్షకి చేరువలో 97 వేలకి పైగా ట్రేడవుతుంది. గత వారంలో హెచ్చుతగ్గులు చూసిన బంగారం ధర నేటికీ ఎలాంటి మార్పు లేకుండా స్వల్ప తేడాతోనే కొనసాగుతూ వస్తోంది. జూన్ రెండో తేదీ సోమవారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇక్కడ తెలుసుకుందాం..

**బంగారం ధరలు..**



ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,450 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల రేటు రూ.97,300 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

వరంగల్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.


ఖమ్మంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

నిజామాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.

విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది

# స్వల్ప నష్టాల్లో ముగిసిన మార్కెట్లు..



తెలంగాణవీణ, బిజినెస్

వారంలో తొలిరోజు దేశీయ స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావం దేశీయ మార్కెట్లపై సైతం పడింది. సోమవారం ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ భారీగా నష్టపోయినా.. ఆ తర్వాత స్వల్పంగా మెరుగపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,214.42 నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,654.26 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,474.26 పాయింట్లకు పెరిగింది. చివరకు 77.26 పాయింట్ల నష్టంతో 81,373.75 వద్ద ముగిసింది. నిఫ్టీ 34.10 పాయింట్లు పతనమై.. 24,716.60 వద్ద స్థిరపడింది.ట్రేడింగ్‌లో దాదాపు 2,065 షేర్లు లాభపడగా.. 1,903 షేర్లు పతనమయ్యాయి.అదానీ పోర్ట్స్, ఎం అండ్ ఎం, ఎటర్నల్, టాటా కన్స్యూమర్, పవర్ గ్రిడ్ కార్ప్ నిఫ్టీలో లాభాలను ఆర్జించాయి. హీరో మోటోకార్ప్, టెక్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యు స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, టాటా స్టీల్ తదితర సంస్థలు నష్టపోయాయి. పీఎస్‌యూ బ్యాంక్, రియాల్టీ ఒక్కొక్కటి 2 శాతం లాభపడ్డాయి. కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఐటీ, మెటల్ సూచీలు ఒక్కొక్కటి 0.5 శాతం తగ్గాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం పెరిగింది. స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# ప్రజల వద్ద ఉన్న రూ.2000 నోట్లను తిరిగి తీసుకుంటాం.

తెలంగాణవీణ, బిజినెస్

రూ.2వేల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం కీలక ప్రకటన చేసింది. వెనక్కి తీసుకున్న రూ.2వేల నోట్ల ఇంకా పూర్తిస్థాయిలో రిజర్వ్ బ్యాంక్‌కు చేరలేదని పేర్కొంది. ప్రస్తుతం రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్దే ఉన్నాయని పేర్కొంది. నోట్ల రద్దు తర్వాత రిజర్వ్ బ్యాంక్ 2016 నవంబర్ 8న రూ.2వేల నోట్లను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. బ్లాక్ మనీ, అవినీతి, నకిలీ కరెన్సీకి బ్రేకులు వేసేందుకు కేంద్ర నోట్లను రద్దు చేసిన విషయం తెలిసిందే. నోట్ల రద్దుతో వచ్చే కరెన్సీని కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం రూ.2వేల నోట్లను తీసుకువచ్చింది. మహాత్మా గాంధీ సిరీస్ నోట్లలో భాగంగా అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో



నోట్లను విడుదల చేసింది.దేశ అవసరాలకు సరిపడా ఇతర డినామినేషన్‌ల కరెన్సీ నోట్లు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వం రూ.2వేల నోట్లను 19 మే 2023న ఆర్‌బీఐ రూ.2వేల నోట్లను చెలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. వెనక్కి తీసుకున్న సమయంలో చెలామణిలో రూ.3.56లక్షల విలువ రూ.2వేల నోట్లు ఉన్నాయి. ఆ తర్వాత రూ.2000 నోట్లు మార్చుకునేందుకు ఆర్‌బీఐ అవకాశం కల్పించింది. బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం 2023 అక్టోబర్ 7 వరకు ఛాన్స్ ఇచ్చింది. అయితే, ఆర్‌బీఐ ఆఫీసుల్లో ఈ నోట్లను మార్చుకుని తమ అకౌంట్లల్లో డిపాజిట్ చేసుకునే అవకాశం ఇప్పటికీ అవకాశం ఉందని.. దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్‌బీఐ కేంద్ర కార్యాలయాల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉందని చెప్పింది. ప్రజలు తమ వద్ద ఉన్న నోట్లను రూ.2వేల నోట్లను పోస్టాఫీసుల్లోనూ మార్చుకోవచ్చని చెప్పింది.

# సెప్టెంబర్ 30 నుంచి మహిళల వరల్డ్ కప్..

### పూర్తి షెడ్యూల్ ఇదే..!

తెలంగాణవీణ, క్రీడలు :

ఐపీఎల్ మజాను ఆస్వాదిస్తున్న అభిమానులకు మరో గుడ్‌న్యూస్. మహిళల వన్డే వరల్డ్ కప్ 2025)షెడ్యూల్ విడుదలైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. ఇరుదేశాల్లో మెగా టోర్నీ జరిపేందుకు ఐసీసీ సన్నాహకాలు చేపట్టిన ఐసీసీ సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇరుదేశాల్లో ఐదు వేదికలపై 13వ ఎడిషన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఉంటాయని తెలిపింది.ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్,




బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదేశ్‌తో భారత జట్టు తలపడనుంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతాయి. రెండు రోజుల విరామం అనంతరం నవంబర్ 2 న జరుగబోయే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుందని ఐసీసీ చెప్పింది.

**భారత్‌కు నాలుగు.. లంకకు ఒకటి**

వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. అయితే.. సింహభాగం మ్యాచ్‌లు ఇండియాలోనే జరుగున్నాయి. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహిళల వరల్డ్ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి ఐసీసీ.. ఇండియాలోని నాలుగు స్టేడియాల్లో.. లంకలోని ఒక స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు ఆమోదం తెలిపింది.

# ఐపీఎల్ ట్రోఫీతో ఫొటోషూట్.. చరిత్ర సృష్టించేది ఎవరో..?

తెలంగాణవీణ, క్రీడలు :

ఐపీఎల్‌లో కొత్త ఛాంపియన్ ఎవరనేది? నేడు తేలియనుంది. ఫైనల్‌లోనూ అత్యుత్తమ ఆటతో కప్‌ను కొల్లగొటేందుకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ సిద్ధమయ్యాయి. లీగ్ ఆసాంతం అదరగొట్టిన రెండు జట్ల మధ్య టైటిల్ పోరు నువ్వా నేనా అన్నట్టు సాగనుంది. ఇద్దరిలో ఎవరు గెలిచిన చరిత్ర సృష్టించినట్టే. కొత్త ఛాంపియన్ ఆవిర్భవించినట్టే.ఆనవాయితీ ప్రకారం బిగ్ ఫైట్‌కు ముందు ఇరుజట్ల కెప్టెన్లు ట్రోఫీతో ఫొటోషూట్ చేశారు. నరేంద్ర మోడీ స్టేడియంలో సోమవారం సాయంత్రం శ్రేయాస్ అయ్యర్, రజత్ పాటిదార్ ఐపీఎల్ ట్రోఫీతో కెమెరాలకు ఫోజిచ్చారు. ఈ సందర్భంగా ఇరువరు ఆ ట్రోఫీని ఎంతో మురిపెంగా చూస్తూ.. ఎలాగైనా ఈసారి తమ వశం చేసుకోవాలనే సంకల్పంతో కనిపించారు. అనంతరం ఇద్దరూ ప్రీ-



మ్యాచ్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.పద్దెనిమిదో సీజన్ ఐపీఎల్ చివరి మ్యాచ్ నేడు. లక్ష మంది సామర్థ్యం కలిగిన అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం వేదికగా ఆర్సీబీ, పంజాబ్‌లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. అన్ని విభాగాల్లో సమఉజ్జీలుగా కనిపిస్తున్న వీటిలో ఆఖరి మురిపెం ఎవరిదనేది ఉత్కంఠ రేపుతోంది. ఎందుకంటే.. క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ చేతిలో చిత్తుగా ఓడిన

## స్పోర్ట్స్

# ఇంగ్లండ్ వేదికగా టీ20 వరల్డ్ కప్.. ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే..!



తెలంగాణవీణ, క్రీడలు :

మహిళల టీ20 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీ తేదీలను సోమవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ వెల్లడించింది. వచ్చే ఏడాది జూన్ 12న మెగా టోర్నీ మొదలవుతుందని.. జూలై 5న ముగుస్తుందని తెలిపింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి మ్యాచ్ జరుగనుండగా.. ఓవల్ మైదానంలో సెమీ ఫైనల్స్ నిర్వహించనున్నారు. జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ పోరు ఉండనుంది.ప్రస్తుతానికి పొట్టి ప్రపంచ కప్ పోటీలకు భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆతిథ్య ఇంగ్లండ్ అర్హత సాధించాయి. మరో నాలుగు బెర్తులు టీ20 వరల్డ్ కప్ క్వాలిఫయర్ 2025 మ్యాచ్‌ల ఆధారంగా ఖరారు అవుతాయి. తో పాటు ఐదు జట్లు టైటిల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

జూన్ 30న తొలి సెమీస్, జూలై 2న రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లు ఓవల్‌లో ఆడిస్తారు. అనంతరం ప్రతిష్ఠాత్మక లార్డ్స్ మైదానంలో జూలై 5న టైటిల్ పోరు జరుగనుంది. నిరుడు విజేతగా నిలిచిన న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నీలో అడుగుపెట్టనుంది. ఇప్పటికే మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైన విషయం తెలిసిందే. భారత్, శ్రీలంక ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది.

ముఖ్యమైన తేదీలు..

1 జూన్ 12, 2026 – వరల్డ్ కప్ పోటీల ఆరంభం, ఎడ్జ్‌బాస్టన్‌లో.

2. జూన్ 30, 2026 – తొలి సెమీ ఫైనల్, ఓవల్ మైదానంలో.

3. జూలై 2, 2026 –రెండో సెమీ ఫైనల్, ఓవల్ మైదానంలో.

4. జూలై 5, 2026 – ఫైనల్, లార్డ్స్.





# ఆ ఆఫర్ నేనే రిజెక్ట్ చేశాను..

## ఇలియానా ఆసక్తికర వ్యాఖ్యలు..

**తెలంగాణవీణ, సినిమా :**
దేవదాసు సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది హీరోయిన్ ఇలియానా. మొదటి సినిమాతోనే నటిగా ప్రశంసలు అందుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత పోకిరి చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో ఇండస్ట్రీలో ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. తక్కువ సమయంలోనే సౌత్ ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకున్న ఇలియానా.. ఆ తర్వాత బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. అక్కడ కొన్నాళ్లు వరుస హిట్స్ తో అలరించిన ఈ బ్యూటీ నెమ్మదిగా సినిమాలకు దూరమయ్యింది. ఆమె నటించిన చిత్రాలు ఫ్లాప్స్ కావడంతో అవకాశాలు తగ్గిపోయాయి. కొన్నాళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఇలియానా.. ఆకస్మాత్తుగా ప్రెగ్నెంట్ అంటూ అభిమానులకు షాకిచ్చింది. ఆ తర్వాత కొన్ని రోజులకు తన భర్త, బాబును ఫ్యాన్స్ కు పరిచయం చేసింది. ప్రస్తుతం ఇలియనా రెండో బిడ్డ కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపింది. తాజాగా తన ఇన్ స్టా వేదికగా అభిమానులతో ముచ్చటించింది. ఇన్ స్టా వేదికగా అభిమానుల ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. ఇందులో భాగంగా ఓ నెటిజన్ ఆమె నటించిన హిట్ మూవీ గురించి ప్రశ్నించగా.. ఇలియానా రియాక్ట్ అవుతూ.. ఆ సినిమా సీక్వెల్ ఛాన్స్ తనకే వచ్చిందని.. కానీ తనే దానిని రిజెక్ట్ చేసినట్లు తెలిపింది. మేడమ్ రైడ్ 2 చిత్రంలో మీరెందుకు నటించలేదు ? మీ కమ్ బ్యాక్ ఎప్పుడు ఉంటుంది ? అని ఓ నెటిజన్ అడగ్గా.. ఇలియానా స్పందిస్తూ.. "సినిమాలను నేను ఎంతో మిస్ అవుతున్నాను.. నాకు కూడా ఆ చిత్రంలో భాగం కావాలనిపించింది. రైడ్ చిత్రం నాకు చాలా ప్రత్యేకం. మాలిని పాత్రలో మరోసారి నటించాలనుకున్నాను.. ఈ సినిమా సీక్వెల్ చేయాలనుకున్నప్పుడు టీమ్ నన్ను సంప్రదించింది. మళ్లీ యాక్ట్ చేయమని అడిగింది. కానీ నాకు అదే సమయంలో బాబు పుట్టాడు. దీంతో నా ప్రాధాన్యతలు మారిపోయాయి" అంటూ చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే ఛాన్స్ ఉందా ? అని మరో నెటిజన్ అడగ్గా.. తప్పకుండా వస్తానని ఆన్సర్ ఇచ్చింది ఇలియానా. 2023లో మైఖేల్ డోలన్ అనే వ్యక్తితో ఇలియానా వివాహం జరగ్గా.. అదే ఏడాది ఒక బాబు జన్మించారు. ఇక ఇలియానా నటించిన రైడ్ చిత్రం 2018లో విడుదలైంది. ఇందులో అజయ్ దేవగన్ హీరోగా నటించారు. ఇక ఆ తర్వాత ఈ సినిమా సీక్వెల్ గా వచ్చిన రైడ్ 2 చిత్రం మే ప్రారంభంలో విడుదలై

# కమల్ హాసన్ సినిమాకు త్రిష దిమ్మతిరిగే రెమ్యునరేషన్

**తెలంగాణవీణ, సినిమా :**
సౌత్ ఇండస్ట్రీలో అత్యధిక డిమాండ్ ఉన్న హీరోయిన్లలో త్రిష ఒకరు. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగాన్ని ఏలేస్తోన్న ఈ అమ్మడు.. ఇప్పుడు చేతినిండా సినిమాలతో కుర్ర హీరోయిన్లకే చుక్కలు చూపిస్తుంది. ఆమె చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడిపేస్తుందిడైరెక్టర్ మణిరత్నం, కమల్ హాసన్ కాంబోలో వస్తున్న సినిమా థగ్ లైఫ్. దాదాపు 35 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో శింబు, త్రిష, అశోక్ సెల్వన్, అభిరామి కీలకపాత్రలు పోషిస్తున్నారు.ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను మద్రాస్ టాకీస్, రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జూన్ 5న ఈ చిత్రం తమిళంతోపాటు తెలుగు, కన్నడ, మలయాళం భాషలలో రిలీజ్ కానున్న సంగతి తెలిసిందే.కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి. ఇక ఎప్పటిలాగే 42 ఏళ్ల వయసులోనూ 25 ఏళ్ల అమ్మాయిగా కనిపిస్తూ అందంతో మెస్మరైజ్ చేస్తుంది త్రిష. ప్రస్తుతం ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటుంది.ఇదిలా ఉంటే థగ్ లైఫ్ సినిమా కోసం త్రిష తీసుకుంటున్న పారితోషికం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతుంది. ఇందులో ఇంద్రాణి పాత్రలో నటిస్తున్న త్రిష.. అందుకు రూ.12 కోట్లు తీసుకున్నట్లు సమాచారం. సెకండ్ ఇన్నింగ్స్ లోనూ భారీగా డిమాండ్ చేస్తుందట.






# ఈ వారం థియేటర్/ఓటీటీలలో అలరించే చిత్రాలేంటో తెలుసా?

**తెలంగాణవీణ, సినిమా :**
జూన్ మొదటి వారంలో ప్రేక్షకులని అలరించేందుకు మంచి చిత్రాలు రెడీగా ఉన్నాయి. భారీ తారాగణంతో రూపొందిన పాన్-ఇండియా చిత్రాలు నుంచి, యువ నటులతో వస్తున్న చిన్న చిత్రాలు వరకూ జూన్ మొదటి వారంలో విడుదల కానున్నాయి. ముందుగా థియేటర్‌లో విడుదల కానున్న సినిమాలేంటనేది చూస్తే.. ముందుగా కమల్ హాసన్ ప్రధాన పాత్రలో మణిరత్నం డైరెక్ట్ చేసిన చిత్రం థగ్ లైఫ్. ఈ మూవీ జూన్ 5వ తేదీన తమిళ, తెలుగు, హిందీ భాషల్లో విడుదల కానుంది. మరోవైపు నార్నె నితిన్ హీరోగా నటించిన మొదటి సినిమా 'శ్రీశ్రీశ్రీ రాజావారు' 2022లోనే చిత్రీకరణ పూర్తి చేసుకున్నప్పటికీ, ఎట్టకేలకు జూన్ 6న విడుదలకి సిద్ధమైంది.అక్షయ్ కుమార్, అభిషేక్ బచ్చన్, రితేశ్ దేశ్ ముఖ్, జాక్వెలిన్ ఫెర్నాండేజ్, సోనమ్ బజ్వా, నర్గీస్ ఫక్రీ, సంజయ్ దత్, జాకీ ష్రాఫ్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన 'హౌస్ ఫుల్ 5' మూవీ జూన్ 6న విడుదల కానుంది. మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో హీరోగా గుర్తింపు తెచ్చుకున్న సంగీత్ శోభన్ నటించిన చిత్రం 'గ్యాంబ్లర్స్' మూవీ కూడా జూన్ 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.మహేశ్ చింతల, విద్యాసాగర్ కాదంపురి, మురళీ ధర్ గౌడ్ ముఖ్య పాత్రల్లో నటించిన 'బద్మాషులు' మూవీ కూడా జూన్ 6న థియేటర్లలో విడుదల కానుంది. మొత్తానికి ఈ వారం థియేటర్స్‌లో విడుదల కానున్న సినిమాల పోటీ ఆసక్తికరంగానే ఉంటుంది. ఇక ఓటీటీలో విడుదలయ్యే చిత్రాలు ఏంటనేది చూస్తే.. నెట్ ఫ్లిక్స్ లో వన్ ఆఫ్ దెమ్ డేస్ (హాలీవుడ్) - జూన్ 04 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. జాబ్ (హిందీ) - జూన్ 05 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇక అమెజాన్ ప్రైమ్ లో స్టోలెన్ (హిందీ) - జూన్ 04 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. జియో హాట్‌స్టార్ లో టూరిస్ట్ ఫ్యామిలీ (తమిళ/తెలుగు) - జూన్ 02 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. గజానా (హిందీ) %-% జూన్ 02 వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుండగా, దేవికా అండ్ డానీ (తెలుగు సిరీస్) జూన్ 06వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.

# ఆశలన్నీ ఆ సినిమా పైనే..

## ముద్దుగుమ్మకు కలిసోస్తుందా.. ?

**తెలంగాణవీణ, సినిమా :**
టాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయిన సంగతి తెలిసిందే.దీంతో ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఈ అమ్మడు నటిస్తోన్న లేటెస్ట్ మూవీ హరి హర వీరమల్లు. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది.పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాపైనే నిధి ఆశలు పెట్టుకుంది. ఇప్పటివరకు వరుస డిజాస్టర్స్ అందుకున్న నిధి.. ఇప్పుడు భారీ హిట్టు కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాపై భారీ హైప్ నెలకొంది.మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నిధి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. అలాగే ఇటీవల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యిందిసినిమాల్లో నటించే హీరోయిన్స్ గురించి చాలా రూమర్స్ వస్తాయని.. ముఖ్యంగా పర్సనల్ లైఫ్ మీదనే ఎక్కువగా ఫోకస్ చేస్తుంటారని.. ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని.. ఇదంచా చాలా కామన్ అని అన్నారు.



Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written